క్లుప్తంగా

'మా నమ్మకం నువ్వే జగనన్న' విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకటసుబ్బారెడ్డి

బిక్కవోలు: ఈ నెల 7 నుంచి జరగనున్న 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి అన్నారు. గురువారం బిక్కవోలు పంచాయతీ కార్యాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగన్ ప్రచార వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహసారథులు, కన్వీనర్లు, పార్టీ శ్రేణులు అంతా సమష్టిగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సరెళ్ళ సుమలత, వైస్ ఎంపీపీ బుద్దాల కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

హిందీ పరీక్షకు ఇద్దరు గైర్హాజరు

రంగంపేట: మండలంలో జరిగిన పదో తరగతి హిందీ పరీక్షకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ కె.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయనమాట్లాడుతూ మండలంలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వడిశలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింగంపల్లి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాల్లో మొత్తంగా 566 మంది విద్యార్థులకు గాను 564 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

రాజానగరం: బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పార్టీ పతాకాన్ని నాయకుడు మోది సత్తిబాబు, జిల్లా కోశాధికారి అడబాల గణపతిరావు ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్షుడు పేపకాయల కాశీ, నాయకులు బోయిడి దుర్గారావు, బత్తిన వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో వ్యక్తి మృతదేహం

కంబాలచెరువు: స్థానిక కాతేరు, వెంకటనగరం గోదావరి నదిలో గుర్తు తెలియని వ్యక్తి (40) మృతదేహం గురువారం లభ్యమైంది. గోదావరి నది ఒడ్డున వ్యక్తి మృతదేహం తేలియాడుతుండడంతో చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి మృతదేహాన్ని వెలికితీశారు. అతని శరీరంపై నలుపు రంగు చొక్కా ఉంది. మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురు జూదరుల అరెస్ట్

రాజమహేంద్రవరం రూరల్: ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.40,300, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని బొమ్మూరు ఎస్సై ఆర్.శివాజీ తెలిపారు. బుధవారం రాత్రి శాటిలైట్‌సిటీలో చప్పిడి శివదుర్గగణేష్, మహ్మద్ రఫీ, అకుల విజయకుమార్, పీతల రాంబాబులు ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ ఆడుతుండగా పట్టుకున్నామని అన్నారు.

వ్యక్తి అరెస్టు

గోకవరం: తిరుమలాయపాలెంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని గురువారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే... తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన బాడిత బోయిన వీర వెంకట రామకృష్ణ వైన్ షాపు వద్ద మద్యం బాటిల్స్ కొనుగోలు చేసి వాటిని గ్రామ శివారు చెరువు వద్ద అధిక ధరలకు విక్రయిస్తున్నాడు. దీనిపై తమకు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నాటు నాటు.. నష్టాల ఘాటు

- అధిక పెట్టుబడితో ఇబ్బందులు
- నాటు పొగాకు రైతుల అవస్థలు

సీతానగరం: నాటు పొగాకు రైతులు లాభాలు రాక అయోమయస్థితిలో ఉన్నారు. అధిక పెట్టుబడి పెట్టి సాగు చేసి అవస్థలు పడుతున్నారు. ఎకరానికి సుమారు రూ.1.20 లక్షల పెట్టుబడి పెట్టినా, దిగుబడి తగ్గడంతో నష్టాలు చవిచూస్తున్నారు. లంక భూమిలో నాటు పొగాకు మంచి రుచిగా ఉన్నా, దిగుబడిలో గరువు భూమిలో కన్నా తగ్గుతోంది. లంక భూమి ఎకరానికి రూ.40 వేలు శిస్తు చెల్లించి, రూ.లక్ష పెట్టుబడి పెట్టి పండించారు. కానీ దిగుబడి తగ్గడంతో ఆవేదన చెందుతున్నారు.

ఎకరానికి మూడు పుట్లు

లంకభూమిలో ఎకరానికి మూడుపుట్లు నుంచి నాలుగు పుట్లు పొగాకు దిగుబడి వస్తుంది. పుట్టుకు 8 చట్టలు, ఒక చట్ట 30 కేజీలు ఉంటుంది. మూడు పుట్లు ఒక గరిసె. అంటే గరిసెకు 720 కేజీలు. గరిసె ధర రూ.లక్ష నుంచి రూ 1.03 లక్షల వరకు ఉంది. ఎకరానికి మూడు పుట్లు దిగుబడి వస్తే రూ.లక్ష వస్తుంది. నాలుగు పుట్లు అయితే రూ.1.30 లక్షలు వస్తుంది. అయితే ఎకరానికి శిస్తు, పెట్టుబడి రూ 1.50 లక్షలు అవుతోంది. రైతుకు రూ.20 వేల నుంచి రూ.50 వేలు వరకూ నష్టం వస్తోంది.

అధిక వర్షాలకు..

వరి పంట తర్వాత గరువు భూమిలో వేసే నాటుపొగాకు దిగుబడి లంకభూమిలో దిగుబడి ఒకేలా ఉంది. గత ఏడాది కురిసిన అధిక వర్షాలకు భూమి దిగనానిపోయి నాటుపొగాకు పంట దిగుబడి రావడం లేదని రైతులు అంటున్నారు. చేతికి వచ్చిన నాటుపొగాకు బుట్టలలో కట్టడానికి తాటాకుల బుట్ట రూ.30, పంటభూమిలో తయారైన నాటుపొగాకు ఆకులు కుట్టడానికి కేజీ కిత్తనార రూ.45 ఉన్నాయి. ఎకరం పొగాకు కుట్టడానికి రూ.5 వేల కిత్తనార అవుతుంది. వంద తాటాకులు రూ.700 పలుకుతున్నాయి. ఎకరానికి పాకలు నేయడానికి, పొగాకు చట్టలకు 800 తాటాకులు అవసరం. దీనికి రూ.4 వేలు ఖర్చవుతుంది. ఎరువులకు, పురుగుమందులకు, కూలీలకు, తాటాకు పాకల కలపకు మొత్తం రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టాల్సిందే. అయితే ఈ ఏడాది నాటుపొగాకు రైతులకు మాత్రం నష్టాలు మిగిల్చిందనే చెప్పవచ్చు.



నాటు పొగాకును పాకలో ఆరబెట్టిన దృశ్యం

నష్టమే మిగిలింది



నాలుగు ఎకరాల్లో నాటుపొగాకు వేశాను. దిగుబడి ఎకరానికి మూడు పుట్లు వచ్చింది. గరిసె అమ్మితే రూ.లక్ష వస్తుంది. అంటే నాలుగు ఎకరాలకు రూ.4 లక్షలు వస్తుంది. అయితే పెట్టుబడి, శిస్తు కలిసి రూ.5.60 లక్షలు అయ్యింది. వడ్డీకి అప్పు తెచ్చి పంట పండించాను. నష్టమే మిగిలింది.

– దూబా విష్ణు, సీతానగరం, నాటు పొగాకు రైతు

వైఎస్సార్ సీపీతోనే నిజమైన సంక్షేమం



బొల్లెద్దుపాలెంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



చిన ద్వారపూడిలో గడప గడపకూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- బొల్లెద్దుపాలెంలో గడప గడపకూ..

మధురపూడి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతో రాష్ట్రానికి నిజమైన సంక్షేమం వచ్చిందని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండ మండలం బొల్లెద్దుపాలెంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ గ్రామంలోని 130 ఇళ్లకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక గ్రామ దేవత గొలుగులమ్మ తల్లిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఎస్సీ పేటలోని అంబేడ్కర్ స్ట్రీట్, ఓసీ పేటలోని రామాలయం ప్రాంతం, బీసీ పేటలో క్రీస్తు విగ్రహం ప్రాంతాల్లో ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూనే ప్రజా సమస్యలపై ఆరా తీశారు. అడుగడుగునా మహిళలు ఆయనకు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ అర్హులందరికీ జగనన్న ప్రభుత్వంలో పథకాలు అందుతున్నాయని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి సహకరించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా కనకరాజు, సర్పంచ్ కె.వెంకట రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు అల్లి సింహాచలం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డేగల బాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల ముఖాల్లో చిరునవ్వే లక్ష్యం

అనపర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ముఖాల్లో చిరునవ్వే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం అనపర్తి గ్రామ సచివాలయం-5 పరిధిలోని చిన ద్వారపూడిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ భరోసానిస్తూ ముందుకు సాగారు. వైఎస్సార్‌సీపీ పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుంటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల బతుకుల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ పులగం బుల్లిరెడ్డి, ఎంపీటీసీ అంసూరి పద్మావతి, సత్తి దొరయ్యరెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, వాసంశెట్టి కోటేశ్వరరావు, ఎస్ఎస్, శివ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని ప్రజలకు వివరించండి

అనపర్తి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న 'జగనన్నే మా భవిష్యత్... మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వాల పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేయాలని సూచించారు.

నేడు అభివృద్ధి పనులకు శ్రీకారం

రంగంపేట: సింగంపల్లి గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నల్లా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ సింగంపల్లి గ్రామంలోని జగనన్న కాలనీ వద్ద రూ.2.20 కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి భూమి పూజతో పాటు రూ.46 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరవ్వాలని ఆయన కోరారు.

పేదలకు భోజనం పంపిణీ

సీతనగరం: చినకొండేపూడిలోని శ్రీషిర్డీ సాయిబాబా వసతి మందిరం ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదానంలో భాగంగా గురువారం నిరు పేదలకు దాతల సహకారంతో భోజనం ప్యాకెట్లు అందించారు. దాతలు డాక్టర్ ఘంటా గణేశ్వరరావు, రత్నం దంపతుల సహకారంతో 150 మందికి మందిరం సేవా సమితి సభ్యులు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణ

రాజానగరం: హనుమత్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రసన్నాంజనేయస్వామి, షిరిడీ సాయిబాబా ఆలయ సముదాయంలో హనుమాన్ చాలీసా పారాయణాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయిభక్త మండలి ఆధ్వర్యంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది తల్లిదండ్రులు తమ చిన్నారులకు పటిక బెల్లంతో తులాభారం ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఆలయంలో కొలువైన చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహం వద్ద చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. మధ్యాహ్న హారతి అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో అధిక సంఖ్యలో మంది భక్తులు పాల్గొన్నారు.



రాజానగరం సాయిబాబా ఆలయం వద్ద హనుమాన్ చాలీసా పారాయణ చేస్తున్న భక్తులు

ఘనంగా లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవం

రంగంపేట: మండల కేంద్రమైన రంగంపేటలో కొలువైన లక్ష్మీగణపతి ఆలయ 13వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు దేవరభట్ల షిరిడీ సాయిశర్మ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద సుమారు మూడు వేల మందికి అన్నదానం నిర్వహించారు.



లక్ష్మీగణపతిని దర్శించుకుంటున్న భక్తులు

వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి తీర్థం

పెదపూడి: కోరిన కోర్కెలు తీర్చే అమ్మగా పెదపూడిలో కొలువైన మహాలక్ష్మి అమ్మవారి తీర్థం గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి తీర్థానికి మండల నలుమూలల నుంచి భక్తులు వేల సంఖ్యలో హాజరై తెల్లవారుజాము నుంచే ఆలయం వద్ద బారులు తీరి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. గ్రామ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, భక్తులకు తాగునీరు సరఫరా చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

చెరువు అభివృద్ధి పనుల పరిశీలన

సీతానగరం: నాగంపల్లి, చీపురుపల్లిలోని చెరువుల అభివృద్ధి పనులను డ్వామా ఏపీడీ జి.శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. చీపురుపల్లిలో కోరావారి చెరువు పనులను 75 మంది ఉపాధి కూలీలు, నాగంపల్లిలో రాముడు చెరువు పనులను 30 మంది కూలీలు చేస్తున్నారు. ఈ పనులను ఏపీఓ కె.నాగశేషవేణితో కలసి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినసరి వేతనం రూ.257 నుంచి రూ.272 పెరిగిందని కూలీలకు వివరించారు. అమృత సరోవర్ కార్యక్రమంలో భాగంగా చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టి, గట్లను పటిష్ట చేయడం, మొక్కలు నాటడానికి సిద్ధం చేస్తున్నామని అన్నారు. అనంతరం సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. 2022-23 పనులు పూర్తి చేసి, లేబర్ బడ్జెట్ నూరు శాతం పూర్తయినందుకు సిబ్బందిని శ్రీనివాస్ అభినందించారు. 2023-24 గాను ప్రతి పంచాయతీకి లక్ష్యాలను కేటాయించారు. ఎన్ఆర్ఈజీఎస్ జేఈ జె.అంజనీకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ చక్కవర్తి, ఫీల్డ్ అసిస్టెంట్లు నగేష్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



చీపురపల్లి చెరువులో పూడికతీత పనులను పరిశీలిస్తున్న డ్వామా ఏపీడీ శ్రీనివాస్

విద్యతోనే సమాజంలో తగిన గుర్తింపు

సీటీఆర్ఐ: విద్యతోనే ప్రతి ఒక్కరికీ సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు. స్థానిక 48వ డివిజన్‌లో అజ్జరపు వాసు కార్యాలయం వద్ద గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవ సమైక్య యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు సాధించారంటే అందుకు చదువే కారణమన్నారు. అంబేడ్కర్ ఆలోచనా విధానంతో సమాజాభివృద్ధిలో తమ వంతు బాధ్యత నెరవేర్చేందుకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యవేదిక కృషి చేస్తుందన్నారు. ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని వై.జంక్షన్ నుంచి గోకవరం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహం వరకూ సమైక్య యాత్రను నిర్వహిస్తామన్నారు. కన్వీనర్ అజ్జరపు వాసు, కన్వీనర్లు వైరాల అప్పారావు, అమీర్ పాషా, సమ్మతం గన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాజమహేంద్రవరం రూరల్: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని నలుగురికి గురువారం ఎంపీ మార్గాని భరత్‌రామ్ అందజేశారు. నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని, చెక్కులను ఎంపీ భరత్ అందజేశారు. మోకాలి చికిత్స చేయించుకున్న బత్తుల సూర్యకాంతానికి రూ.1.20 లక్షలు, మంచాల సూర్యకుమారికి రూ.60 వేలు, జాలెం అరుణ కుమారికి రూ.లక్ష, వేపడ శ్రీనివాస్‌కు రూ.35 వేల విలువైన చెక్కులను ఎంపీ భరత్‌రామ్, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, మార్తి లక్ష్మి, పాలిక శ్రీను చేతుల మీదుగా అందజేశారు.

పేదలకు వైద్యం మరింత చేరువ



బొల్లెద్దుపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



పాలమూరులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



కొంకుదురులో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మహిళా సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ పద్మావతి

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

మధురపూడి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేసిందని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. గురువారం బొల్లెద్దుపాలెం వైఎస్సార్ క్లినిక్‌లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగులకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం వరం లాంటిదని అన్నారు. జగనన్న ప్రభుత్వం పేదల సంక్షేమానికి నిరంతం శ్రమిస్తుందన్నారు. వైద్య రంగం అభివృద్ధికి అనేక సంస్కరణలను తీసుకొచ్చి అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో 2,875 మంది డాక్టర్లు, 10,032 మంది ఏఎన్ఎంలు, 37,017 ఆశ వర్కర్లు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ప్రతి మండల పీహెచ్‌సీల్లో డాక్టర్లను నియమిస్తున్నట్టు, వారు స్థానికంగా ఉండటానికి క్వార్టర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామన్నారు. చంద్రబాబు హామీలు ఇవ్వడమే తప్ప గత టీడీపీ ప్రభుత్వంలో అమలు చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు అండ్ కోకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, ఎంపీపీ ఉల్లి వీర వెంకట సత్యసూర్యకుమారి, సర్పంచ్ కె.వెంకట రామకృష్ణ, ఎంపీటీసీ అల్లి సింహాచలం, ఉప సర్పంచ్ నాగలక్ష్మి, పీహెచ్‌సీల డాక్టర్లు పి.పుణ్యశాంతి, పి.రవికుమార్, షమీకుమార్ పాల్గొన్నారు.

కొంకుదురులో..

బిక్కవోలు: మండలంలోని కొంకుదురు సచివాలయం-1 వద్ద ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జిల్లా మహిళా సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ రొంగల పద్మావతి, సర్పంచ్ సత్తి వీరమణి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ విధానం విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో కొంకుదురు పీహెచ్‌సీ వైద్యురాలు విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు కొంకుదురు పీవీ, సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి రాజా తదితరులు పాల్గొన్నారు. ఊలపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద బిక్కవోలు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఎంపీటీసీ బండారు శివ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతల ప్రసాద్‌రెడ్డి, బిక్కవోలు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రాజీవ్, దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే ఫ్యామిలీ డాక్టర్ సేవలు

అనపర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాన్యులకు సైతం మెరుగైన వైద్య సేవల్ని వారి ఇంటి ముంగిటకే అందించాలన్న ఉన్నతాశయంతో ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పొలమూరు వెల్‌నెస్ సెంటర్ వద్ద ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు భరోసాగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగాన్ని గ్రామీణ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా దృష్టి సారించిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో మంచాన పడి ఆసుపత్రికి రాలేని రోగి ఇంటి వద్దకే వైద్యులు వెళ్లి వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. అనంతరం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంసూరి సూర్యనారాణ, సర్పంచ్ గుడాల ధనలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర భట్రాజుల కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖి చిట్టిరాజు, వైస్ ఎంపీపీలు పులగం బుల్లిరెడ్డి, కర్రి దాసు, ఎంపీటీసీ సత్తి కనకారెడ్డి, ఉపసర్పంచి సత్తి సూరారెడ్డి, సత్తి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగంపేట: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ డి.లావణ్య కోరారు. రంగంపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం కొత్త వీరంపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మత్సా పద్మశ్రీ,, సీహెచ్ఓ జయమణి, ఎంపీహెచ్ఈఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలి డాక్టర్‌తో పేదలకు మెరుగైన వైద్యం

గోకవరం: ఫ్యామిలి డాక్టర్ విధానంతో గ్రామాల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ దాసరి రమేష్, వైస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి నిఖిత గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, టౌన్ కన్వీనర్ చింతల అనిల్, పార్టీ నాయకులు నాయకులు తోలేటి రాంప్రసాద్, ఉసుకురి యేసురత్నం, బొర్ర రాజేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కేవీఎస్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

1,170 మందికి వైద్యసేవలు

సీతానగరం: నాగంపల్లి, చినకొండేపూడిలలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో 1,170 మందికి సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.రాజు గురువారం వైద్య సేవలందించారు. ఉదయం నాగంపల్లిలో 600 మందికి, మధ్యాహ్నం చినకొండేపూడిలో 570 మందికి వైద్య సేవలు అందించారు. మంచంపై ఉన్న రోగుల ఇళ్లకు వెళ్లి పరీక్షలు చేశారు. సూపర్‌వైజర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ సుంకర నగేష్‌బాబు, ఎంఎల్‌హెచ్‌పీ జ్ఞానసుందరి, ఏఎన్ఎంలు శిరోమణి, విశాలాక్షి పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'



పాలచర్ల సచివాలయం వద్ద చర్చిస్తున్న అధికారులు, గ్రామ పెద్దలు

రాజానగరం: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు 'జగనన్నే మా భవిష్యత్తు' పేరుతో శుక్రవారం నుంచి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందులో భాగంగా గురువారం ప్రతి గ్రామంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు సమావేశమై కార్యక్రమంపై చర్చించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని పెంచే రీతిలో గ్రామ సచివాలయ, వలంటీర్లు పనిచేయాల్సి ఉందని నాయకులు అన్నారు.